02.04.2026
గురువారం
www.bestvoicenews.com
bestvoice
# బెస్ట్ వాయిస్
తెలుగు దినపత్రిక
సంపుటి:10 I సంచిక : 287 I వెల:రూ 1/- వరంగల్ ఎడిటర్: కె.మోహన్‌రావు పేజీలు 07

# ఒడ్డెక్కేవరకు ఓడ మల్లన్న.. ఒడ్డెక్కినాక బోడి మల్లన్న

## కొందరు సర్పంచుల తీరు

- సర్పంచులు ఇచ్చిన హామీలు గాలికి
- ప్రజా సమస్యలపై నిర్లక్ష్య వైఖరి
- ఫోన్ లు సైతం ఎత్తని సర్పంచ్ లు
- గ్రామం ఇక్కడ.. వాళ్ళు అక్కడ.
- విస్తుగోలుపుతున్న సర్పంచ్ ల తీరు




**బెస్ట్ వాయిస్,వరంగల్:**
ఇటీవల ఎన్నికల్లో గెలిచిన కొందరు సర్పంచులు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కోతుల బెడద, వీధి కుక్కల సమస్య, దోమల సమస్య యథాతథంగా కొనసాగుతున్నాయని వారు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నాయకులు, గెలిచిన తర్వాత మాత్రం ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. మూడు నెలలు గడుస్తున్నా గ్రామ సమస్యలపై చర్యలు తీసుకోకుండా సన్మానాలు, సత్కారాలు, ఫోటోలకు ఫోజులు ఇవ్వడంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. “ఒడ్డెక్కేవరకు ఓడ మల్లన్న.. ఒడ్డెక్కినాక బోడి మల్లన్న” అన్న సామెతలా ప్రస్తుతం కొందరు సర్పంచుల వ్యవహారం ఉందని గ్రామస్థులు అంటున్నారు. అతి తక్కువ కాలంలోనే ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రజా వ్యతిరేకులుగా మారుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ లు స్థానికంగా ఉండకుండా చుట్టపు చూపుగా వచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎండిన జూరాల.. నీళ్లు లేక విలవిల..



- డెడ్ స్టోరేజీకి చేరిన జూరాల ప్రాజెక్టు
- కోయిల్ సాగర్ ఆయకట్టుకు నీటి కష్టాలు తీవ్రం
- నారాయణపూర్ నుంచి నీటి విడుదలకు ప్రభుత్వ ప్రయత్నాలు
- కర్ణాటకతో చర్చలు.. 5 టీఎంసీల కోసం విజ్ఞప్తి

2 లో

## ప్రభుత్వానిది మైనింగ్ స్కామ్..

- మైనింగ్ కుంభకోణంపై ప్రభుత్వాన్ని నిలదీసిన కౌశిక్ రెడ్డి
- హౌస్ కమిటీ ఎందుకు వేయరని ప్రశ్నల వర్షం
- ఎథిక్స్ కమిటీపై ఆగ్రహం.. వ్యక్తిగత వ్యాఖ్యలపై స్పందన
- సిఐడి నోటీసులు, పోలీసులకు కౌశిక్ రెడ్డి వార్నింగ్

2 లో





## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు భారీ శుభవార్త..

తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే ‘ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్’ (IFMS) ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది.



కొడగాని మోహన్‌రావు
-ఎడిటర్
99633 34550



# ఎండిన జూరాల.. నీళ్లు లేక విలవిల..

- డెడ్ స్టోరేజీకి చేరిన జూరాల ప్రాజెక్టు
- కోయిల్ సాగర్ ఆయకట్టుకు నీటి కష్టాలు తీవ్రం
- నారాయణపూర్ నుంచి నీటి విడుదలకు ప్రభుత్వ ప్రయత్నాలు
- కర్ణాటకతో చర్చలు.. 5 టీఎంసీల కోసం విజ్ఞప్తి

బెస్ట్‌వాయిస్, స్టేట్ బ్యూరో:

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం జలకష్టంతో విలవిలలాడుతోంది. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్ (జి. మధుసూదన్ రెడ్డి) ప్రభుత్వాన్ని, సంబంధిత మంత్రిని కోరారు. మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే పాలమూరు గడ్డపై ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

# ప్రభుత్వానిది మైనింగ్ స్కామ్..

బెస్ట్‌వాయిస్, స్టేట్ బ్యూరో:




తెలంగాణ రాజకీయాల్లో మైనింగ్ కుంభకోణం , అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి. తాజాగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మైనింగ్ స్కామ్ నుండి తన వ్యక్తిగత పర్సనాలిటీ వరకు ప్రతి అంశంపై ఆయన క్లారిటీ ఇస్తూనే, అధికార పార్టీ తీరును తప్పుబట్టారు. రాష్ట్రంలో జరుగుతున్న మైనింగ్ కుంభకోణంపై మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా అన్ని విషయాలను బయటపెట్టారని కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. “నిజంగా ప్రభుత్వం దగ్గర సమాధానం ఉంటే హరీష్ రావు అడిగినట్లు హౌస్ కమిటీ ఎందుకు వేయడం లేదు?” అని ఆయన ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భాగస్వామ్యం ఉందని, ఆ కారణం చేతనే ఈ స్కామ్‌పై విచారణకు ప్రభుత్వం వెనకాడుతోందని ఆయన సంచలన ఆరోపణ చేశారు. తనపై ఎథిక్స్ కమిటీ వేయడంపై కౌశిక్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తనను టార్గెట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే దానం నాగేందర్ వాడిన భాష ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రాదా అని నిలదీశారు. తన వ్యక్తిగత పర్సనాలిటీపై చేసిన కామెంట్లకు బదులిస్తూ.. “నేను స్పోర్ట్స్ పర్సన్‌ని. అండర్ 19 క్రికెట్ ఆడే సమయంలో దేశంలోనే ఫిటెస్ట్ ప్లేయర్‌గా ఉన్నాను. 20 ఏళ్ల కష్టం ఈ బాడీ. నా పర్సనాలిటీ మీద ఏడిస్తే ఎలా?” అంటూ ఘాటుగా స్పందించారు. ఎథిక్స్ కమిటీ ముందు అన్ని విషయాలను ధైర్యంగా చెబుతానని వెల్లడించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కూడా కౌశిక్ రెడ్డి విమర్శలు సంధించారు. “కడియం శ్రీహరి గారు.. కేసీఆర్ మీకు ఏం తక్కువ చేశారు? అసలు మీరు ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో అసెంబ్లీలో స్పష్టం చేయమని అడిగితే తప్పేంటి?” అని ప్రశ్నించారు. కడియం వ్యవహారశైలిపై అసెంబ్లీలో తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం లేదని ఆయన పేర్కొన్నారు. హుజురాబాద్‌లోని డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకోవడానికి తాను ఈ నెల 4న చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి సిఐడి నోటీసులు ఇచ్చారని కౌశిక్ రెడ్డి తెలిపారు. “కరీంనగర్ సీపీ మీద వేయాల్సిన సిఐడి ఎంక్వైరీ నా మీద వేశారు. 4వ తేదీన విచారణకు పిలిస్తే వెళ్తాను, కానీ 5 లేదా 6వ తేదీల్లో డంపింగ్ యార్డును అడ్డుకుని తీరుతాను” అని ప్రకటించారు. అలాగే, ప్రస్తుతం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసు అధికారులపై మండిపడుతూ.. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సిఐడి విచారణలు పోలీసుల మెడకే చుట్టుకుంటాయని హెచ్చరించారు.




# దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలు అరెస్ట్

బెస్ట్ వాయిస్,హనుమకొండ:




తాళం వేసిన ఇళ్లల్లో చోరిలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.వీరి నుండి పోలీసులు కుమారు పది లక్షల రూపాయల విలువ గల 35 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు లక్షల నగదు,టీవీలు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, మొబైల్ ఫోన్లు, వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టైన నిందితులు:**

1.బింగి రఘు అలియాస్ సోనూ (19 సంవత్సరాలు), కొత్తూర్ జెండా, హనుమకొండ. 2.మహమ్మద్ అసద్ (19 సంవత్సరాలు),బొక్కలగడ్డ, హనుమకొండ చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ. పట్టుబడిన నిందితులు ఇద్దరు గంజాయి మరియు మద్యం అలవాట్లకు బానిసలై, వారి జల్సాల కోసం అవసరమైన డబ్బు ను సులభంగా డబ్బు సంపాదించాలని నిందితులు నూతనంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లలో మరియు తాళం వేసి ఇండ్లలో చోరీ చేసేందుకు సిద్ధపడ్డారు.దీనితో నిందితుల్లో ఒక్కడైన బింగి రఘు @ సోనూ గత సంవత్సరం జనవరి మాసంలో హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు, కుమార్ పల్లి, సుబేదారి పరిధిలో శ్రీనగర్ కాలనీ తాళం వేసి వున్న ఇండ్లలో చోరీలకు పాల్పడి బంగారు నగలు, వెండి వస్తువులు మరియు నగదు చోరీకి పాల్పడగా, మరో నిందితుడు మహమ్మద్ అసద్ గత నెల మార్చ్ 23వ తేదీన కాజీపేట ప్రాంతంలోని బాపూజీ నగర్‌లో తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి టీవీలు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, మొబైల్ ఫోన్లు, వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీ వినియోగించుకొని నిందితుల కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. బుధవారం ఉదయం హనుమకొండ బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సమయంలో పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తాము పాల్పడిన నేరాలను అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు నిందితులను పట్టుకోవడంలో చాకచక్య ప్రదర్శించి ప్రాపర్టీ రికవరీ చేసిన హనుమకొండఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, ఎస్సై పర్సురాములు మరియు క్రైమ్ పార్టీ అశోక్ మరియు రావుఫ్ లను సీపీ అభినందించారు




# అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశపెట్టిన ఉద్యోగ అవకాశాల గోడ పత్రి ఆవిష్కరణ

బెస్ట్ వాయిస్,వరంగల్:

డాక్టర్. బి. ఆర్. అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారు ప్రవేశపెట్టిన ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమ నైపుణ్యాలు శిక్షణ, ఫెలోషిప్, ఫ్రీషిప్స్, అప్రెంటిషిప్ సంబంధించిన వివిధ గోడ పత్రికలు మరియు 227సి కె ఎం అభ్యాసకుల సహాయ కేంద్రం తయారు చేసిన బ్యానర్ ను ఆవిష్కరించి వీటి ఉపయోగాల గురించి కళాశాల ప్రిన్సిపాల్ ఏ. ధర్మారెడ్డి మరియు కోఆర్డినటర్ యెస్.అనిల్ కుమార్ గారు విద్యార్థులకు తెలియచేసారు. ఇందులో టీ సి యెస్ ఐఆన్ (TCS ION) జాబ్ అచీవర్ బిజినెస్ ఆపేరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం, బి. ఆర్.అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ మహిళా విద్యార్థులను వ్యాపారవేత్తలుగా తయారు చేసే వీ హబ్ కార్యక్రమం, స్వామి రామనంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగ ఆవకాశాలు కల్పించే కార్యక్రమం, రిటైలర్స్ అసోసియేషన్స్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారిచే విద్యార్థులు చదువుకుంటూనే సంపాదించడం కొరకు రూపొందించిన స్టయి ఫండ్ తో కూడిన అప్పరేంటిషిప్ కార్యక్రమం, నిపుణ ఫెలోషిప్ పధకం ద్వారా బి. ఆర్.అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలు మరియు వ్యాపార సాధికారత కల్పించడమే లక్ష్యంగా మరియు సమతా ఫ్రీషిప్స్ ఆదివాసీ యువత , తృతీయ లింగీయుల మరియు దివ్యాంగుల కొరకు ఉన్నత విద్యలో అందరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో పైన తెలిపిన పధకాలు మరియు కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాదరావు, డాక్టర్ విజయపాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ సతీష్‌కుమార్, సరితా, సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# లైసెన్స్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా శివ

- హైదరాబాద్‌లో ఏకగ్రీవంగా కొలువుదీరిన రాష్ట్ర నూతన కార్యవర్గం
- సర్వేయర్ల సమస్యల సాధన, రైతుల భూవివాదాల పరిష్కారమే ప్రధాన ధ్యేయం



బెస్ట్ వాయిస్,హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్ల సంఘం నూతన కార్యవర్గం బుధవారం హైదరాబాద్‌లో కొలువుదీరింది.సభ్యులందరి ఏకాభిప్రాయంతో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన రంగు శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదే క్రమంలో రాష్ట్ర సలహాదారుడిగా దుగ్గొండికి చెందిన చెలికాని రాజు, రాష్ట్రజిల్లా సమన్వయకర్తగా గాదె అభినవ్‌ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్ ప్రకటించారు. శివ అంకితభావం, నిరంతర శ్రమను తగిన విధంగా గుర్తించి పూర్తి మద్దతుతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన స్పష్టం చేశారు.

ఎన్నిక అనంతరం నూతన కార్యనిర్వాహక అధ్యక్షుడు రంగు శివ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. సమీప భవిష్యత్తులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర 'భూభారతి' కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వేలు పూర్తిచేసి రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని, దానికితోడు సర్వేయర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సాధన కోసం నిరంతరం కృషిచేస్తానని ఉద్ఘాటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి రాజుతో పాటు రాష్ట్ర, జిల్లా సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రంగుండ్ల తండ పాఠశాలలో ఘనంగా విద్యార్థుల వీడ్కోలు

బెస్ట్ వాయిస్, మిర్యాలగూడ:



తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని రంగుండ్ల తండ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం 7వ తరగతి విద్యార్థులవీడ్కోలుసమావేశం అత్యంతవైభవంగానిర్వహించబడింది.పాఠశాలప్రధానోపాధ్యాయులు చింతరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులు చింతరెడ్డి భాస్కర్ రెడ్డిమాట్లాడుతూ,విద్యార్థులు ప్రాథమికోన్నత విద్యను పూర్తి చేసుకునిఉన్నతపాఠశాలలోకి అడుగుపెడుతున్న తరుణంలో,విద్యార్థులుఇక్కడనేర్చుకున్న క్రమశిక్షణ,నైతిక విలువలను మర్చిపోకుండా చదువులో రాణించాలనికోరారు.పాఠశాలలోఉపాధ్యాయులుఅందించినవిద్యాబుద్ధులువిద్యార్థుల భవిష్యత్తుకుపునాదికావాలని అయనఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోపాఠశాలఉపాధ్యా యులు సురేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజిత, రజిత, వెంకటరమణ, చైతన్య, రాజేష్, యాదయ్య అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కమిలి,తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశంచేశారు. విద్యార్థులు తమపాఠశాలజ్ఞాపకాలను పంచుకుంటూఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులుపాల్గొనివిద్యార్థులకుశుభాకాంక్షలుతెలియజేశారు.

# గంజాయి కేసులో ఐదుగురికి 20 ఏళ్ల కారాగార శిక్ష

బెస్ట్ వాయిస్,ఆత్మకూరు:



ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో ఐదుగురు నిందితులకు కోర్టు కఠిన శిక్ష విధించినట్లు స్థానిక సీఐ సంతోష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం 2017 డిసెంబర్ 20న ఆత్మకూరు మండలం చౌల్లపల్లి శివారు లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 100 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని విశాఖపట్నం ప్రాంతం నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించామని తెలిపారు. ఈ ఘటనలో పాల్గొన్న పవురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్, పరిపల్లి కార్తిక్, అనంతుల సాంబయ్య, కొక్కరకొండ చంద్రయ్యలను పోలీసులు అరెస్టు చేసి ఎన్‌డిపిఎస్ చట్టం , వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కేసును మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణకు సమర్పించారు.కేసును విచారించిన న్యాయమూర్తి బి. అపర్ణ దేవి నిందితులపై ఉన్న ఆరోపణలు రుజువయ్యాయని తేల్చి ఒక్కొక్కరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కాగా ఈ కేసులో అప్పటి ఆత్మకూరు ఎస్సై బి. రవీందర్ ఫిర్యాదు చేయగా, ఆత్మకూరు సీఐ కె. రాజ్యలక్ష్మి దర్యాప్తు నిర్వహించారు. కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదనలు వినిపించారు. ఈ కేసులో లైజన్ ఆఫీసర్‌గా ఏఎస్ఐ కె. పరమేశ్వరి, సీడీఓగా పీసీ ఆర్. ఉమేష్ పనిచేశారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# సర్పంచును కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

బెస్ట్ వాయిస్,గీసుకొండ(వరంగల్):



గీసుగొండ మండలం ఎల్కుర్తి గ్రామంలో ఫిర్యాదురాలు ఆమె తోటి గ్రామపంచాయతీ సిబ్బంది ఆయన పులి సునీత ఇద్దరు గ్రామపంచాయతీ నర్సరీ పనికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన నిందితుడు దుమాల రాజు మద్యం మత్తులో ఆమె వెంట పడుతూ ఆమెని అసభ్యకర మాటలు అని అసభ్యకరంగా ప్రవర్తించగా ఆమె గ్రామ పంచాయితీ నర్సరీ వద్దకు వెళ్లగా అక్కడ ఉన్న ఎలుకుర్తి గ్రామ సర్పంచ్ దివ్యభారతి ఆమె భర్త రమేష్ దుమాల రాజుకి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేయగా రాజు దివ్యభారతిని కులం పేరుతో నానా బూతులు తిట్టి బెదిరించారని మంద రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధూమాల రాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని గీసుకొండ సీఐ డి విశ్వేశ్వర్ తెలిపారు.



# గ్రామ శాఖలే విప్లవోద్యమానికి పునాది

బెస్ట్ వాయిస్, హసన్ పర్తి

హసన్ పర్తి లో అద్భుత స్పందన కర్రె బిక్షపతి సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి నేదునూరి జ్యోతిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుసమాజంలోని సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి సమ సమాజాన్ని స్థాపించడానికి గ్రామ శాఖల నిర్మాణమే ఇంటింటికి సిపిఐ కార్యక్రమం అని బిక్షపతి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. హసన్ పర్తి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఇంటింటికి సిపిఐ సామూహిక విరాళాల సేకరణ ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి కార్మిక కర్షక శ్రేయో రాజ్యాల స్థాపనకు ప్రజలు కమ్యూనిస్టు ఉద్యమానికి ఆర్థికంగా హార్దికంగా సహకారం అందించాలని కోరారు .ఈ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలో విరాళాల సేకరణ కు వ్యాపార వర్గాలు చిరు వ్యాపారులు అద్భుతంగా స్పందించి విరాళాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు బి కే యం యు జాతీయ నాయకులు మోతిలింగారెడ్డి విరాళాలు అందించిన ప్రజలకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము ఏప్రిల్ మాసం మొత్తం మండలంలోని ప్రతి గ్రామంలో ఉంటుందని ప్రజలు ఇదే విధంగా ఆశీర్వదించి స్వాగతించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి జిల్లా నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్, గోపు బుచ్చిరెడ్డి రేణిగుంట్ల రాజయ్య, రేణిగుంట్ల చిరంజీవి, నేదునూరి లక్ష్మీనారాయణ, రామ్ చందర్,నేదునూరి స్వామి, గడ్డం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

బెస్ట్ వాయిస్, మాడ్గులపల్లి:

మాడ్గులపల్లిమండలం ఇందుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సరిపడా తరగతి గదులు లేక విద్యార్థులు,ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్నా సమస్యలను గమనించిన గ్రామానికిచెందిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి స్పందించి విద్యప్రాధాన్యతను గుర్తించి తన తండ్రి కీర్తిశేషులు ముదిరెడ్డి లింగారెడ్డిజ్ఞాపకార్థంఅయనమనుమరాండ్ల ఆర్థిక సహకారంతో అతితక్కువ వ్యవధిలోఅదునాతణమైన రెండు తరగతి గదు లను నిర్మించారు. దాతల సహకారంతో నిర్మాణం పూర్తి చేసుకున్న తరగతి గదులనుబుధవారంగ్రామపురప్రముఖులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకుసహకరించిన గ్రామానికిచెందినపురప్రముఖులు కృష్ణయ్య, కన్నయ్య, నాగరాజు, దామోదర్ రెడ్డి, శోభన్ రెడ్డి, పరశురాములు, నరసింహ,లతోపాటుమహిళలు,ఉపాధ్యాయులు,తదితరులు అందరికి ధన్యవాదములు తెలియజేశారు.



# మైనార్టీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- **వరంగల్ తూర్పులో బీఆర్ఎస్ మైనారిటీ నాయకుల ఆగ్రహం**

బెస్ట్ వాయిస్,వరంగల్:
వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో 36వ డివిజన్‌లోని సిటీ ఫంక్షన్ హాల్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖ మైనారిటీ వర్గాలను పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ అహ్మద్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ మాత్రమే కాకుండా మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.గతంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ నాయకత్వంలో మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ముఖ్యంగా వరంగల్‌లో మైనారిటీ విద్యార్థుల కోసం మూడు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం ఎల్‌బీ నగర్ ప్రాంతంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకోవడం మైనారిటీ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

**అనంతరం మైనారిటీ నాయకులు ఫిరోజ్ మాట్లాడుతూ**
ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు.

గతంలో ప్రారంభమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ కొనసాగించకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ నాయకులు షర్ఫుద్దీన్ మాట్లాడుతూ" 32 డివిజన్లో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారులకు వచ్చాక ఏ ఒక పనికైనా శంకుస్థాపన గాని తట్టెడు మట్టి గాని తీసిన సందర్భాల్లో ఏమీ లేవు మురికి కాలువలు శుభ్రత గానీ మంచినీటి సమస్యలు గానీ అలా చెప్పుకుంటూ పోతే డివిజన్లో చాలా సమస్యలు ఉన్నాయి స్థానిక కార్పొరేటర్ గెలిచిన కాడ నుండి ఇప్పటివరకు డివిజన్లో ఎలాంటి సమస్యలు పట్టించుకోలేదు మంచిగా శుభకార్యానికి ఎక్కడ వచ్చిన ఒక దాఖలాలు కూడా లేవు రానున్న ఎన్నికలలో స్థానికులకే టికెట్ కేటాయించాలని మా ఇన్చార్జ్ నన్నపునేని నరేందర్ ని కోరుతున్నాంఈ సందర్భంగా 36వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం సుధాకర్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం వేగంగా అభివృద్ధి సాధించిందని తెలిపారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నాయకత్వంలో ప్రజలకు అవసరమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యాయని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నాయకులు ప్రజల మధ్యకు వస్తే కేవలం ఫోటోలు దిగడానికి మాత్రమే వస్తున్నారని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఆసక్తి చూపడం లేదని అన్నారు.ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో ఈ పని జరిగింది”అని ప్రజలు చెప్పుకునేలా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా కనిపించడం లేదని గతంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను కొనసాగించకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరమని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 36 డివిజన్లో గతంలో మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారం వేరే డివిజన్ వ్యక్తికి టికెట్ ఇచ్చిన పార్టీ శ్రేణులు అందరం కలిసి ఎమ్మెల్యే సూచన మేరకు గెలిపించడం జరిగింది కానీ వారు ఇప్పటివరకు డివిజన్లో ఎలాంటి పనులకు గాని ఎలాంటి విషయాలను గాని రావడం లేదు కావున రానున్న రోజులలో స్థానికులకు మా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేసే వారికే టికెట్ కేటాయించాలని 36వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల తరఫున మేము మా ఇన్చార్జ్ నన్నపునేని నరేందర్ ని కోరుతున్నాను.

**అనంతరం మైనారిటీ నాయకురాలు అఫ్రీన్**
మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మైనారిటీ వర్గాల ఓట్లు ప్రధాన కారణమని పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కూడా కల్పించలేదని విమర్శించారు. అజారుద్దీన్ కి ఎంఎల్సీ ఇస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు చేయలేదని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో షాదీ ముబారక్ పథకం అమలు చేయడం ఇమామ్ మౌజన్‌లకు గౌరవ వేతనాలు అందించడం వంటి చర్యల ద్వారా మైనారిటీ వర్గాలకు సమాన న్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం మైనారిటీ వర్గాలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని పేర్కొన్నారు. మైనారిటీ వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో షర్ఫొద్దీన్ మహమ్మద్ అహ్మద్ నాంపెల్లి మధు రాజారపు అనిల్ నీలం సుధాకర్ మహమ్మద్ ఇక్బాల్ మహ్మద్ అజార్ మహమ్మద్ అలీ అఫ్రీన్,రెహనా ఫీరోజ్ ఖాజు ఇక్కబల్ మైదం నరేష్ గణేష్ రాజ్‌కుమార్ ముజు నవీన్ రవి మధుకర్ ఐలయ్యnఅబ్బునఅంకుష్ 36వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# వయోవృద్ధులకు ఆసరాగా ప్రణామ్ డే కేర్ సెంటర్

బెస్ట్ వాయిస్,ములుగు:
బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనములో ఏర్పాటుచేసిన ప్రణామ్ వయవృద్ధుల డే కేర్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ డే కేర్ సెంటర్ లో వయోవృద్ధులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు అహల్లాదకరమైన వాతావరణం కల్పించడం జరుగుతుందని, మానసిక ఉల్లాసానికి ఆటలు, రాగి జావా టి అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కొరకు కొత్త చట్టం రూపొందించడం జరిగినదని ఎవరైనా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు వారి యొక్క తల్లి దండ్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టప్రకారం వారి జీతంలో 10 % నుండి 15 % వరకు కోత విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. వయోవృద్ధుల సంక్షేమం పిల్లల యొక్క బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయవృద్ధుల పట్ల వారి పిల్లలు నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. డే కేర్ సెంటర్ ల వయోవృద్ధులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మానసిక ఉల్లాస కార్యక్రమాలు, యోగ , మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, డే కేర్ సెంటర్ ను వయవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, బి డబ్ల్యు ఓ ప్రేమలత, కౌన్సిలర్లు, రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద రథంపై శ్రీ సీతారామచంద్రస్వామి ఊరేగింపు

బెస్ట్ వాయిస్,వరంగల్:
వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారము ఏడవ రోజు పెద్ద రథంపై సీతారాముల వారు పూర్వీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా డబ్బు చప్పులతో భక్తులు నృత్యాలు చేస్తూ కురుమ కరసేవకులు పెద్ద రథాన్ని ముందుకు తీసుకెళ్తూ జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాలు చేశారు భక్తిశ్రద్ధలతో వాడవాడన స్వామి వారికి మహిళా మణులు సాంప్రదాయ దుస్తులు ధరించి మంగళ హారతులు కట్న కానుకలు సమర్పించారు స్వామివారి రథాన్నికి బిందెలో నీరు తీసుకొని రథం ముందు ఆరగించారు పురవీధులలో తిరుగుతూ పెద్దవతాన్ని కర సేవకులు కమిటీ



సభ్యులు కలిసి ఆలయానికి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో దేవాలయ స్థలదాతలు వద్దిరాజు శ్యాంసుందరరావు, ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు, ఈవో వెంకట్రావు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి ఆలయ ధర్మకర్తలు ఆవు నూరి కుమార్ వద్దిరాజు శ్రీనివాసరావు విలాసాగరం శ్రీను వాసు చిన్న సోమ అనిల్ బొల్లెపల్లి సరిత ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు బోలు గొడ్డు అనిల్ పాలకుర్తి సుమన్ వడ్డే శిరీష్ కుమార్ మండల నరసింహ రాములు కురుమ కరసేవకులు వద్ల కమ్మరి మంగలి ఆలయ నిత్యసేవకురాలు కోడిపాక రమాదేవి చిదురాల సుజాత శ్రీరామ భజన మండలి సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని దర్శించుకున్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- **పాత కార్మిక చట్టాలను పునరుదరించాలి**
- **సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ నల్ల బ్యాడ్జీలతో నిరసన**

బెస్ట్ వాయిస్,పాలకుర్తి:
కార్మికుల కష్టాలను గాలికి వదిలిపెట్టిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల అభివృద్ధి పాలన సాగిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పాలకుర్తి మండల కేంద్రంతో పాటు బొమ్మ రా ఎన్టీఆర్ నగర్ గోపాలపురం కొండాపురం వావిలాలతో పాటు వివిధ గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ" కార్మికుల హక్కులను బలహీనపడుతున్న నాలుగు లేబర్ కోడ్సును తక్షణం రద్దు చేయాలన్నారు.లేబర్ కోడ్స్ అమలు ద్వారా ఉద్యోగ భద్రత తగ్గించడం ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను ప్రోత్సహించడం కాంట్రాక్టు విధానాన్ని విస్త




రించడం సమ్మె హక్కును పరిమితం చేయడం యాజమాన్యానికి అధిక అధికారాలు ఇవ్వటం వంటి చర్యలు కార్మికుల జీవన భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. ఎనిమిది గంటల పని దినం హక్కును కాపాడాలని స్థిరమైన ఉద్యోగాలు ఇవ్వాలని పిక్సుడు టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.26 వేల రూపాయల కనిస వేతనాలు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత హామీ ఇస్తూ ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా వంటి కనీస అవసరాలు తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొడకండ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు పెంతల బిక్షం మండల కార్యదర్శి బి శ్రావణి పులి శోభ,విజయలక్ష్మి మీనా జి కుమార్ టి రాజు ఏ సమ్మన్న డి పెద్దాపురం జి సమ్మయ్య కే అశోక్ ఏ సోమచంద్రు సందీప్ ఎల్లయ్య సారయ్య అబ్బాస్ ఉప్పలయ్య సోమయ్య తార నాగమణి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమానికి నిత్యావసర వస్తువుల వితరణ



బెస్ట్ వాయిస్,హాసన్ పర్తి:

హాసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల అతిథి మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమానికి 1500 కిలోల నిత్యావసర వస్తువుల వితరణ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్ని దానములలో కెల్లా మిన్న అన్నదానము కాబట్టి ప్రతి సంవత్సరము వెజిటేబుల్ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వివిధ రకాల కూరగాయలు బియ్యము నిత్యవసర వస్తువులు సేకరించి అతిథి మానసిక వికలాంగుల ఆశ్రమము,లార్డ్స్ అనాధ శరణాలయం. సహృదయ మానసిక వికలాంగుల ఆశ్రమాలకు వితరణ చేయడం జరుగుతుందని కానీ ఈసారి వైవిధ్యభరితంగా వినూతనముగా అతిథి మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమం లోని మానసిక వికలాంగులను పాఠశాలకు రప్పించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం మరియు సేవా దృక్పథాన్ని విద్యార్థి దశ నుండే అలవర్చుకుని భవిష్యత్తులో సమాజ హిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రోత్సాహకరంగా ఉంటుందని మానసిక వికలాంగులను పాఠశాలకు తీసుకువచ్చి నిత్యావసర వస్తువులను అందజేయడం జరిగినది. అంతేకాకుండా ప్రకృతి పర్యావరణం పై అవగాహన కలిగించుటకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులకు చదువుతోపాటు జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి కృషి చేస్తున్నామని తెలిపినారుఅతిథి మానసిక వికలాంగుల ఆశ్రమము నిర్వాహకులు సుజాత చేస్తున్న కృషి చాలా గొప్పదని గత 20 సంవత్సరాలుగా సుమారు 70 మంది మానసిక వికలాంగులను తీర్చిదిద్ది చదువు చెప్పించి వాళ్లు సొంతంగా జీవించే విధంగా చేయడం గొప్ప విషయమని నిర్వాహకురాలు సుజాత అభినందనీయులని తెలిపినారు. ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత మాట్లాడుతూ గత 15 సంవత్సరములుగా సుజాత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఆశ్రమానికి నిత్యవసర వస్తువులు వితరణ చేస్తున్నారని కానీ ఈ సంవత్సరం మమ్మల్ని పాఠశాలకు తీసుకువచ్చి ప్రత్యక్షంగా విద్యార్థులకు పరిచయం చేసి 1500 కిలోల నిత్యవసరాలను మా సంస్థకు అందించి మాకు సహకరించినటువంటి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు వెంకట్ ప్రవీణ్ వెంకటేశ్వర్లు రాధాకుమారి సబిహ అరుణ సిహెచ్ సంధ్య సిహెచ్ సుచిత్ర గీత జి సంధ్యఎల్ సరిత సుధారాణి మౌనిక ప్రవళిక లావణ్య దేవిక దివ్య స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచితవైద్యశిబిరాలనుసద్వినియోగం చేసుకోవాలి

- **జనయేత్రి ఫౌండేషన్ జిల్లా గౌరవఅధ్యక్షులు డా. బాలాజీ**



బెస్ట్ వాయిస్, మిర్యాలగూడ:

సేవాదృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలుసద్వినియోగంచేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ నల్లగొండజిల్లాగౌరవఅధ్యక్షులు డాక్టర్ బాలాజీ అన్నారు. ప్రతి నెల మొదటి తేదిన మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్,కళాశాలఆవరణలో కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్, జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలోఅయనముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, గౌరవ సభ్యులు సతీష్ రెడ్డి సుధా కర్,నాగేశ్వరరావు,ఇదయ్య,రాజేశ్వరితదితరులుమాట్లాడుతూఉచితవైద్యశిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ వైద్యులు అను మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డా. బాలాజీ ,వైద్యధికారులు డా.తులసి రామ్,డా. అడావత్ నాగేశ్వరావు, డా. మొయిద్, తోపాటు ప్రముఖ దంత వైద్య నిపుణులు పూజిత దంత వైద్యశాల నిర్వాహకులు డా. నాగు, స్త్రీల వైద్య నిపుణురాలు జి. కె హాస్పిటల్ నిర్వాహకురాలు డా.పందిర్ల స్వాతి, సీటీ ఆక్యుపంచర్ క్లినిక్ నిర్వహకురాలు డా. భవాని , కంటి వైద్యులు మహాలక్ష్మి కంటి వైద్యశాల నిర్వహకులు వికాస్ కుమార్,లుమాట్లాడు తూ ప్రజలుఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని తమకు ఉన్న జబ్బులకు సంబంధించి ఉచిత సలహాలు సూచనలు తీసుకొనికొద్దిపాటిమందులతోజీవితకాలాన్ని మెరుగుపరుచుకోవడానికిజనయేత్రిఫౌండేషన్ చేస్తున్నసేవలనువినియోగించుకోవాలనికోరారు.జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ ల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి సభ్యులుగా చేరితమ సంస్థకిచేయూతఇవ్వాల్సిందిగా కోరారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు వైద్యులు లు పరీక్షించి రాసి ఇచ్చిన మందులను మెడికల్ షాప్ నిర్వాహకులు మిట్టపల్లి ప్రకాష్, మహమ్మద్ రషీద్, ల సహకారంతోఉచితంగాఅందించడం జరిగింది. ల్యాబ్ టెక్నీషియన్ లు లక్ష్మణ్, యాదగిరి, ఉచితంగా బీపీ, షుగర్ టెస్ట్ లను కేవలం 100 రూపాయలకే థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నవైద్య బృందానికి, ల్యాబ్ టెక్నీషియన్ లకు గవర్నమెంట్ జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియే షన్ డైరెక్టర్ సత్యానారాయణ ఆర్థిక సహకారంతో వాకర్స్ సభ్యులు చిరు సన్మానం చేసి జ్ఞాపికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ గౌరవ సభ్యులు పోగుల సందీప్, శ్రీనివాస్ రెడ్డి షాహీర్, రఫీ రంజిత్, సైలని బాబా, రిజ్వాన్ మౌనిక, ఆఫషా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపినాయకులు



బెస్ట్ న్యూస్,మాడ్గులపల్లి:

మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ ను బుధవారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి పరిశీలించారు.అనంతరం అయన రైతులతో మాట్లాడి కష్టాలను రైతుల వినతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో లోటుపాట్లు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు ప్రభుత్వ మద్దతు ధరను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి మండల అధ్యక్షుడు ఇటికాల జాన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి మండల వెంకన్న ఇందుగుల బూత్ అధ్యక్షులు బాల్నే కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకన్న విజయలక్ష్మి రమాదేవి సత్యం రెడ్డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నక్షలో ఉన్న దారినే పునరుద్ధరించాలి

బెస్ట్ వాయిస్,హాసన్ పర్తి:

హాసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామ శివారు సర్వే నెంబర్ 324.నుండి దామెర మండలం వెంకటాపురం గ్రామల శివారుసారి హద్దు ల దాకా పూర్వ కాలంలో నక్షలో ఉన్న 33 ఫీట్ల బాట.రోడ్డు, ప్రస్తుతం ఆక్రమణకు గురైందని, వెంటనే దీనిపై సర్వే చేసి హద్దు లు సూచించాలని బాటను.రోడ్డును పునరుద్ధరించాలని ఆయా గ్రామాల వంగపహాడ్. భైరన్ పల్లి. దామెర. వెంకటాపూర్ గ్రామాల నుండి దాదాపు 50 మంది రైతులు ఈ రోజు హసన్ పర్తి మండల తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ సార్ గారిని BRS పార్టీ హాసన్ పర్తి మండల అధ్యక్షులు DR బండి రజినికుమార్ తో కలిసి వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ , సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంటనే సర్వే చేయాలని సూచించారు... ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు జట్టి రవీందర్ రాజగోపాల్ రెడ్డి శంకర్ రెడ్డి. చేరలు. కుమార్. సారయ్య రాజకుమార్ విక్రమ్ బిక్షపతి.రాజయ్య. రాజు. కుమార్ సూరాయ్య స్వామి రవి బీఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టర్ జట్టి రాజేందర్ మరియు వివిధ గ్రామాల నుండి 50 మంది రైతులు పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం అందజేసిన గౌడ సంఘం

బెస్ట్ వాయిస్,ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం ప్రతి గ్రామ గౌడ సంఘం నుంచి విరాళాలు సేకరించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్, పోత్తూర్ ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్ తదితర నాయకులు జవారిపేట గౌడ సంఘం అధ్యక్షుడు మెరుగు తిరుపతి గౌడ్, సభ్యులు మెరుగు భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్లతో కలిసి కందికట్కూర్ గ్రామ గౌడ సంఘాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కందికట్కూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం రూ.10,116 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తాళ్లపెల్లి రవి, చిక్కిళ్ల లక్ష్మణ్ గౌడ్, దొమ్మాటి శ్రీనివాస్, దొమ్మాటి వెంకన్న, దుమ్మాటి దేవయ్య, నరేష్, నర్సయ్య, రాచకొండ రోశయ్య, ముత్యం రాములు, తాళ్లపెల్లి కిషన్, తాళ్లపల్లి లక్ష్మీరాజ్యం, రాచకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లనురద్దు చేయాలి

బెస్ట్ వాయిస్,మాడ్గులపల్లి:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని బుధవారం మండలంలోని కొత్తగూడెం గోదాంలోని హమాలీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.సిఐటియు మండల కన్వీనర్ ఖమ్మంపాటి పరుష రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నంచేస్తుందన్నారు.8 గంటల పని దినాన్ని మారుస్తూ 12 గంటల పని దినం పెంచుటకై ప్రయత్నంచేసే 4 చట్టాలను రద్దు చేయాలని అయన డిమాండ్ చేశారు.ఈకార్యక్ర మం లో సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ హమాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలయ్య నరేష్ జానయ్య చిరంజీవి సైదులు నాగరాజు పాల్గొన్నారు.



# యాసంగి సీజన్ లో రైతులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలం

▶ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:

యాసంగి సీజన్ లోతెలంగాణ రైతులు ఆరుగాలం కష్టపడి నష్టంతో పండించినదాన్యానికి గిట్టుబాటు ధర అందించడం, కనీసం రైతు భరోసా అయిన సకాలంలో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వంపూర్తిగావిఫల మైందని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ లో పంట పెట్టు బడులు పెరిగాయని, యూరియా సకాలంలో లభించలేదని దీంతో ఉత్పత్తి తగ్గిందన్నారు. రైస్ మిల్లర్లు రైతుల కష్టానష్టాలు, ఇబ్బందులు రైస్ మిల్లర్లు అర్థం చేసుకుని క్వింటాలు దాన్యానికి న్యాయంగా క్వింటాలుకి రూ.3000లు ధర ఇవ్వాలని ఆయన కోరారు. రైస్ మిల్లర్లు ధ్యాన్యం రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు సీజన్లలో రైతుభరోసా డబ్బులు రైతులకు చెల్లించలేదని ఇప్పటికైనా ఇబ్బంది పడ్తున్న సన్నకారు, పేద, మధ్యతరగతి రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతం రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, సీఐటీయు నాయకులు ఎం. లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, జి. రాంచంద్రు పాల్గొన్నారు.




# దాన్యంధరను తగ్గిస్తున్న మిర్యాలగూడ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

▶ సబ్ కలెక్టర్ అమిత్‌ను కోరిన రైతు సంఘం

బెస్ట్ వాయిస్,మిర్యాలగూడ:

మిర్యాలగూడ, ప్రాంతంలోని రైస్ మిల్లర్లు రైతులదాన్యానికి రోజురోజుకుధరతగ్గిస్తుతున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 15 రోజుల క్రితం వరి కోతలు ప్రారంభం అయ్యాయని, నాలుగు రోజుల క్రితం క్వింటాలుకు సన్న రకం ధాన్యం జెఎస్ఆర్, కావేరి, చింట్లు మూడు వేలు, 2750 రూపాయలకు కొన్న మిల్లర్లు ప్రస్తుతం ఒకే సారి 400 రూపాయలు తగ్గించారని, రూ. 2400, 2450లకు కొంటున్నారని ఆరోపించారు. దాన్యం ట్రాక్టర్లు రోజు రోజుకు పెరుగుతుండటంతో ధర తగ్గిస్తున్నారని ఆరోపించారు. పైగా రేటు ఇష్టముంటే అమ్మండి లేకుంటే వెళ్ళండంటూన్నారని ఆరోపించారు. ఈ రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి. వెంకటేశ్వర్లు, పి. గోవింద్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పాల్వాయి రాంరెడ్డి, పిల్లుట్ల సైదులు, పంగ అశోక్, జె. సైదులు, రవీందర్, దైద సైదులు,పి.వెంకన్న పాల్గొన్నారు.








# చిరస్మరణీయులు బొమ్మల కట్టయ్య జయంతి ఉత్సవాలు

బెస్ట్ వాయిస్ ,వరంగల్ :

చిరస్మరణీయులు ప్రజారత్న భీమ్ రత్నా దళిత రత్న బొమ్మల కట్టయ్య  జయంతి ఉత్సవాలు బొమ్మల్లా కట్టయ్య  ఏప్రిల్. 02 కరీమాబాద్ వరంగల్ జిల్లాలో బొమ్మల ఎల్లయ్య లక్ష్మమ్మలకు జన్మించారు పేద కుటుంబంలో జన్మించినందున ఎన్నో కష్టాలను ఎదుర్కొని తల్లిదండ్రుల సహకారంతో  హెచ్ఎసి  ఉత్తీర్ణత.  పేదరికం కారణంగా పై చదువులకు వెళ్లలేక కాజీపేట రైల్వే డిపార్ట్మెంట్లో ఉద్యోగంలో చేరి అంతటితో సంతృప్తి పడి ఆగిపోకుండా ఉద్యోగ  కుటుంబ బాధ్యతలు సామాజిక బాధ్యతలను నిర్వహిస్తూనే డిగ్రీ ఎం ఎ ఎల్ ఎల్ బి వరకు చదివినారు. విద్య పట్ల ఆయనకు ఉన్న పట్టుదలకు చిహ్నం... ఎండ్లూరి చిన్నయ్య రచించిన అంబేద్కర్ జీవిత చరిత్ర చదివి న తర్వాత అంబేద్కర్ వాదిగా మారి వరంగల్ జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ సారధి అయి దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యపరిచి అంబేద్కర్ మహాత్మ జ్యోతిపులే ఆలోచన విధానాన్ని బుద్ధుని  మార్గంలో  పయనించారు.ప్రజలలో పాతుకుపోయిన మూఢనమ్మకాలకు పేదరికం నిరక్షసారాస్య ప్రధాన కారణమని గ్రహించి వారిలో అజ్ఞానాన్ని తొలగించుటకు అవసరమైన విద్యను అందించుటకు 1968 సంవత్సరంలో కరీమాబాదులో పాఠశాలను స్థాపించారు రాత్రిపూట వయోజ విద్యను స్వయంగా అందించడం జరిగింది 1971లో కరీమాబాదులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ స్థాపించి దాని ద్వారా విరాళాలు సేకరించి శ్రమదానంతో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టినారు 1974లో పేద ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుటకు అంబేద్కర్ పరపతి సంఘం ఏర్పాటు చేసి వారికి ఇంటి స్థలాలు ఇప్పించి గృహ నిర్మాణాలు చేపట్టుటకు వితోదికంగా కృషి చేసినారు.19 77 నుండి 1981 సంవత్సరాల మధ్య కాలంలో వరంగల్ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణలో దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  పేరున దళితులకు బహుజనలకు సంబంధించిన అనేకనేకమైన కార్యక్రమాలకు సమావేశాలకు మహాసభలకు వరంగల్ జిల్లా ప్రతినిధిగా పాల్గొని పొందిన సామాజిక స్ఫూర్తి ద్వారా వరంగల్ జిల్లాలో కూడా మారుమూల గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను వ్యాప్తి చెయాలని తలంపుతో 1981లో అప్పటి సీనియర్ నాయకుల సహకారం ప్రోత్సాహంతో అంబేద్కర్ మిషన్ అనే స్వచ్ఛంద సంస్థ జిల్లా సంఘం స్థాపించి కార్యదర్శిగా జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టినారు.. క్రమంగా కట్టయ్య  వరంగల్ జిల్లా బాధ్యతలు చేపట్టి అనాదికాలంలో 45 మండల శాఖలను 960కి పైగా గ్రామ శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా యువతను చైతన్య పరచడం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్  ఆలోచన విధానాలను ఆశయాలను ముందుకు తీసుక పోవడంలో వరంగల్ జిల్లా అంబేద్కర్ వాదులు ముందు వరుసలో ఉంటున్నారు అదేవిధంగా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం లో బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగుల ప్రజల స్త్రీ సంక్షేమ సమస్యలను జిల్లా రాష్ట్రస్థాయి నాయకులతో కలిసి పరిష్కరించే వారు కష్టంలో ఉన్న ప్రతి వారిని ఆదుకునే దయానియుడు కట్టయ్య దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలపై జరిగిన దాడులు ముఖ్యంగా స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు అవమానాలు అరికట్టి పోరాడుటకు 1995లో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ఎంతోమంది బాధితుల సమస్యలు పరిష్కరించారు అందులో సొమ్ము చంద్రు పట్ల జరిగిన ఉదాంతం కట్టయ్య నాయకత్వంలో జాయింట్ యాక్షన్ కమిటీ పోరాటం పరిష్కారమై న్యాయం చేకూర్చబడిందిి.ఏ గ్రామంలోనైనా పట్టణంలోనైనా సమస్య తలెత్తినప్పుడు ఆయా ప్రాంతాలకు వెళ్లడం బాధితులను పరామర్శించడం సమస్యకు కారణాలను బాధ్యులను తెలుసుకోవడం తగిన ఆర్థిక సహకారాన్ని మిత్రుల నుండి సేకరించి ఇవ్వడం అక్కడ ఉన్నటువంటి పెద్దలతో అధికారులతో నాయకులతో మాట్లాడటం యువతను చైతన్య పరచడం సమస్య పరిష్కారంలో మేముంటామని ధైర్యం చెప్పడం ప్రజాస్వామ్యం భద్రంగా చట్టం పరిధిలో శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకుందాం అనే హామీ ఇవ్వడమే కాకుండా పరిష్కరించేవారు. హనుమకొండ పోలీస్ హెడ్ కోటర్స్ కేంద్రంలో ప్రస్తుతం నెల కొన్న ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం స్థాపన కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఉండి 1985లో గౌరవ ఎస్ఆర్ శంకర చేస్తే ఇంకా పుష్ శంకుస్థాపన చేయించి 1987లో అంబేద్కర్ మనవడు శ్రీ ప్రకాష్ అంబేద్కర్ ఆవిష్కరింప చేయడంలో కట్టయ్య కృషి మరువలేనిది అదేవిధంగా వరంగల్ జిల్లాలో ఎన్నో అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించుటకు ప్రజలను చైతన్యపరిచినారు 1984 లోనే తన శ్రీమతి ఎల్లాబాయ్ తో కలిసి నాగపూర్ లోని దీక్ష భూమి వద్ద బౌద్ధాన్ని స్వీకరించింది మొదలు జిల్లాలో రాష్ట్రంలో దేశంలో బౌద్ధం వ్యాప్తికి చివరి శ్వాస వరకు కృషి చేసినారు తత్పరితంగా బుద్ధి సొసైటీ ఆఫ్ ఇండియా వరంగల్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా జాతీయ కార్యదర్శిగా ఎదిగి దేశవ్యాప్తంగా ఎన్నో బౌద్ధ సమ్మేళలను సమావేశాలను నిర్వహించారు. కట్టయ్య  దాదాపు 5 దశాబ్దాలు అలుపెరుగని సామాజిక యోధుడుగా పనిచేశారు అంబేద్కర్ సిద్ధాంతం స్ఫూర్తితో బుద్ధిని మార్గంలో క్రియసీలకంగా ఆయన నిర్వహించిన కార్యక్రమాలు ఎందరినో ప్రభావితం చేశాయి యువజన సంఘం లో బుద్ధి సొసైటీలో దళిత సేన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా మద్యపాన నిషేధ అక్షరాస్యతా ఉద్యమం వంటి అనేక ప్రజాసంఘాలలో సామాజిక అభివృద్ధి కహర్నిశలు కృషి చేశారు నిబద్ధత కలిగి ముక్కుసూటిగా వ్యవహరిస్తూ తాగద్వేషాలకు అతీతంగా నిలిచిన వ్యక్తిత్వం ఆయనది సామాజిక సంఘాన్ని ప్రజాసంఘాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత ఆయనది ఆయన సమాజానికి ఒక పెద్ద దిక్కు దిక్సూచి కరదీపికగా ఉండేవాడు.. బౌద్ధంలోని మూల సూత్రమైన మనం జీవించడం కాదు జీవించిన కాలాన్ని జీవింపచేయాలని  నిరంతరం శ్రమ కష్టజీవితం ఉన్నత ఆలోచనలతో మనుషులు కలిసి జీవించాలి అని వీడే అదే విధంగా నీవు నీకోసం పనిచేసే నీలోనే ఉంటావు ప్రజల కోసం పనిచేస్తే వారి గుండెల్లో ఉంటావు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో తన జీవితాన్ని సమాజం కోసం కొనసాగించి. 2018. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ సభ్యునిగా కొనసాగుతూ 11 మే 2021న కాలం చేశారు నేడు పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు వారికి కట్టయ్య గారి లేని లోటు కొన్ని కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది... సమాజ హితం సమాజ సుఖం కోసమే పరితపించే కట్టయ్య తన కుటుంబం కోసం సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తూ తన ఆశలను ముందుకు తీసుకెళ్తూ అంబేద్కర్ వాదాన్ని బౌద్ధాన్ని వ్యాప్తి చెందిస్తూ చివరిగా మే 11న తుది శ్వాస విడిచారు..

# అందాలతో వేదిక



టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి వేదిక, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలతో అందరినీ అశ్చర్యపరుస్తోంది. వెండితెరపై అప్పడప్పుడు కనిపిస్తున్నా, ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం నిత్యం గ్లామర్ విందు చేస్తూ కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. తాజాగా లైట్ కలర్ పలుచని చీరలో ఆమె ఇచ్చిన వయ్యారమైన పోజులు ఇప్పుడు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. పట్టు వదలని విక్రమార్కుడిలా కెరీర్‌లో దూసుకుపోతున్న ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోషూట్ విశేషాలేంటో చూద్దాం. వేదికకు చీరకట్టులో మెరవడం కొత్తేమీ కాదు, కానీ తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి. లైట్ కలర్ ఉన్న పల్చటి చీరలో తన నడుము అందాలను చూపిస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్ల మతి పోగొడుతున్నాయి. ట్రెడిషనల్ లుక్‌లో కనిపిస్తూనే తనదైన స్టైల్‌లో గ్లామర్‌ను ఒలకబోయడం వేదికకే సాధ్యం. ఈ ఫోటోలు చూసిన అభిమానులు "అసలు ఈ అందం దేవకన్యకైనా సాధ్యమా?" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెకున్న క్రేజ్ చూస్తుంటే సినిమాల కంటే ఈ ఫోటోషూట్‌లకే ఫ్యాన్ బేస్ ఎక్కువనిపిస్తోంది. అందం, అభినయం, గ్లామర్.. ఇలా హీరోయిన్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు వేదికలో పుష్కలంగా ఉన్నాయి. కానీ పాపం, ఎందుకో ఈ అమ్మడికి సరైన హిట్ మాత్రం దక్కడం లేదు. బాలకృష్ణ 'రూలర్' వంటి చిత్రాల్లో నటించినా, 'యక్షిణి' వంటి వెబ్ సిరీస్‌లతో మెప్పించినా, స్టార్ హీరోయిన్ రేంజ్‌కు మాత్రం వెళ్లలేకపోయింది. అడపాదడపా సినిమాలు, సిరీస్‌లు చేస్తూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూనే ఉంది. అయినా సరే వేదిక ఎక్కడా నిరాశ చెందకుండా తెలుగుతో పాటు ఇతర భాషల్లో కూడా అవకాశాల కోసం విశ్వప్రయత్నాలు చేస్తోంది. సినిమా విజయాలు పక్కన పెడితే, వేదిక తన గ్లామర్‌తోనే ఫేమస్ అయ్యిందని చెప్పవచ్చు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఆమె చేసే ఫోటోషూట్‌లు ఎప్పుడూ వైరల్ అవుతుంటాయి. బికినీ లుక్ నుండి ట్రెడిషనల్ సారీస్ వరకు ఏ డ్రెస్ వేసినా అది ఆమెకు అతికినట్టు సరిపోతుంది. ఇక ఆ నాజూకైన రూపం, మంత్రముగ్ధులను చేసే నవ్వు ఆమెకు పెద్ద ఎసెట్. సినిమాల్లో పెద్దగా అవకాశాలు లేకపోయినా, తన గ్లామర్ ఫోటోలతో ఫాలోయింగ్‌ను నిలబెట్టుకుంటూ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది.వేదిక కెరీర్ గ్రాఫ్ ప్రస్తుతం అటు ఇటుగా ఉన్నా, ఆమె మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడుతూనే ఉంది. ఈ చీరకట్టు ఫోటోలు చూస్తుంటే దర్శకుల కళ్లు కచ్చితంగా ఆమెపై పడతాయని, ఏదైనా ఒక పెద్ద హిట్ ఆమె కెరీర్‌ను మలుపు తిప్పుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. నటనకు స్కోప్ ఉన్న పాత్రల కోసం ఎదురుచూస్తున్న ఈ బ్యూటీకి భవిష్యత్తులో మంచి అవకాశాలు రావాలని కోరుకుందాం.ఇక ప్రస్తుతానికి మాత్రం సోషల్ మీడియాలో వేదిక అందాల జాతర కొనసాగుతూనే ఉంది.

Printed, Published & Owned by Kowdagani Jyothi Printed at VM Printers H.No. 8-10-37, Radhika Theatre, Warangal.Telangana- 506002. Published at # 16-1-558/2 SRR Thota,Kareemabad, Warangal. Telangana -506002. Editor: Kowdagani Mohan Rao, RNI No.TELTEL/2016/68994. Cell:9963334550, email: bestvoicenews@gmail.com